ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 05.11.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. జపాన్‌లోని ఐచి-నగోయాలో జరిగిన ఆసియా పారా క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన పారా అథ్లెట్లతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు సంభాషిస్తారు.

2. ఢిల్లీలో రాజకీయ ర్యాలీలు, నిరసనల కారణంగా గత నెల రోజులుగా వాణిజ్య కార్యకలాపాలకు తరచూ అంతరాయం కలుగుతోందని ఢిల్లీ వర్తక సంఘం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.

3. ఇరాన్‌తో జరిగిన యుద్ధమే 2026 మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ ఓటమికి కారణమని అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్ అన్నారు.

4. ఆసియా హాకీ ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా మొహాలీలో ఈరోజు జరిగే ఫైనల్ మ్యాచ్‌లో భారత్, జపాన్‌తో తలపడుతుంది.

PM-ASIAN GAMES

జపాన్‌లోని ఐచి-నగోయా వేదికగా జరిగిన ఆసియా పారా క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన భారత పారా అథ్లెట్లతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో సమావేశం అవుతారు. ఈ సందర్భంగా మోదీ క్రీడాకారులను అభినందించడంతో పాటు సభికులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఈ పారా క్రీడల్లో భారత అథ్లెట్లు 30 స్వర్ణాలు, 35 రజతాలు, 49 కాంస్యాలతో కలిపి మొత్తం 114 పతకాలను సాధించి చరిత్రాత్మక విజయాన్ని నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో పతకాలు సాధించిన క్రీడాకారులు, కోచ్‌లు,

పారాలింపిక్ కమిటీ ఆఫ్ ఇండియా, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధులు, జాతీయ క్రీడా సమాఖ్యల సభ్యులు, యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ అధికారులు పాల్గొంటారు.

NSD

CAIT- RAHUL GANDHI

ఢిల్లీలో రాజకీయ ర్యాలీలు, నిరసనల కారణంగా గత నెల రోజులుగా వాణిజ్య కార్యకలాపాలకు తరచూ అంతరాయం కలుగుతుండడంపై దేశవ్యాప్తంగా ఉన్న వర్తక సంఘం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ మేరకు 'భారత వాణిజ్య సమాఖ్య' కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీకి లేఖ రాసింది. ఈనెల మొదటి తేదీన నిర్వహించిన కాంగ్రెస్ ర్యాలీని, ఈ కాలంలో వివిధ వర్గాలు చేపట్టిన నిరసనలకు కాంగ్రెస్ పార్టీ సహకరించడాన్ని ఆ లేఖలో ప్రస్తావించారు. ఈ లేఖపై రాహుల్ గాంధీ స్పందన కోసం వేచి చూస్తామని, తక్షణమే ఢిల్లీలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ వర్తక నేతలతో జాతీయ స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని 'కైట్' తెలిపింది.

NSD

I4C - ADVISORY

కృత్రిమ మేధస్సు ఏజెంట్లను ఉపయోగించి ఆర్థిక ప్రయోజనాల కోసం పెరుగుతున్న సైబర్ దాడుల పట్ల బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు, ఫిన్‌టెక్ సంస్థలను ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ అప్రమత్తం చేసింది. ఈ మేరకు కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేసే ఐ4C ఆర్థిక సంస్థలకు ఒక అడ్వైజరీ జారీ చేసింది. భారతీయ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ సూచించిన భద్రతా చర్యలను ఆయా సంస్థలు వెంటనే అమలు చేయాలని కోరింది. ఐ4C లోని నేషనల్ సైబర్ క్రైమ్ త్రెట్ అనాలిసిస్ యూనిట్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని CERT-In సంయుక్తంగా ఈ సైబర్ మోసాల ధోరణిని గుర్తించాయి. సైబర్ దాడి జరిగినట్లు గుర్తించిన ఆరు గంటలలోపు ఆ సమాచారాన్ని CERT-In కు తెలియజేయాలని ఆదేశించారు. అంతేకాకుండా, బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు ఈ వివరాలను ఆర్బీఐకి చెందిన 'దక్ష్' పోర్టల్ ద్వారా అదే వ్యవధిలో నివేదించాలని స్పష్టం చేశారు.

NSD

CENTRE ADVISORY- LIVESTOCK

కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు పశుగ్రాస భద్రత, పచ్చిక బయళ్ల అభివృద్ధి, పశుపోషణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం కోసం VB-G RAM G చట్టం, 2025 కింద ఒక సంయుక్త సలహా మార్గదర్శకాన్ని జారీ చేసింది. ఈ సలహా మార్గదర్శకాన్ని గ్రామీణాభివృద్ధి శాఖ, పశుసంవర్ధక, డెయిరీ విభాగం సంయుక్తంగా జారీ చేశాయి. పశుపోషణ, డెయిరీ రంగాలపై ఆధారపడిన గ్రామీణ కుటుంబాలు, ముఖ్యంగా చిన్న, సన్నకారు రైతులు, భూమిలేని కుటుంబాల జీవనోపాధిని మెరుగుపరచడం దీని ప్రధాన ఉద్దేశం. VB-G RAM G పరిధిలోని సంబంధిత 22 పనులను గుర్తించారు. అలాగే, వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలలో పశుగ్రాస అభివృద్ధి, పశుపోషణ మౌలిక వసతులను ఏకీకృతం చేయాలని, గ్రామసభ ఆమోదంతో స్థానిక అభివృద్ధి ప్రాధాన్యతలకు అనుగుణంగా వికేంద్రీకృత ప్రణాళికలను అమలు చేయాలని సూచించింది.

NSD

VAISHNAV:

లోక్‌సభ ప్రజాస్వామ్య దేవాలయమని, ప్రతి అంశంపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. జైపూర్‌లో విలేకరులతో మాట్లాడుతూ మంత్రి... ప్రజాస్వామ్యంపై బీజేపీ, ఎన్డీయే కూటమికి పూర్తి విశ్వాసం ఉందని, అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం రాజ్యాంగాన్ని రూపుమాపే పనిలో ఉందని విమర్శించారు. రాజ్యాంగ పుస్తకాన్ని ప్రదర్శించే వారు నిజానికి అందులో రాసి ఉన్న విషయాలను పాటించడం లేదని ఆరోపించారు. అగ్నివీర్ పథకం ఒక మంచి ప్రయోగమని, గడచిన నాలుగేళ్లలో ఈ పథకం ద్వారా మెరుగైన ఫలితాలు వచ్చాయన్నారు. శ్రీగంగానగర్‌లో రైల్వే ట్రైన్‌పై జరిగిన పేలుడు ఘటనపై మంత్రి స్పందిస్తూ... రైల్వే, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సంయుక్తంగా దర్యాప్తు చేస్తున్నారని, ప్రాథమిక ఆధారాలు లభించిన తర్వాత ఈ ఘటనపై NIA చేత విచారణ జరిపించే విషయంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు.

బైట్ ... అశ్విని వైష్ణవ్

NSD

DRUGS DRAFT AMENDMENT

నాణ్యతా ప్రమాణాలు పాటించని ఔషధాల తయారీ లైసెన్స్‌లను తక్షణమే నిలిపివేసేందుకు వీలుగా 'డ్రగ్స్ రూల్స్-1945' లో కీలక సవరణలను కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది. రోగుల భద్రత, ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం లైసెన్స్ రద్దు లేదా సస్పెన్షన్‌కు ముందు షోకాజ్ నోటీసులు జారీ చేయడం వంటి సుదీర్ఘ ప్రక్రియ ఉంటుంది. అయితే తాజా సస్పెన్షన్ నిబంధనల ప్రకారం.. తయారీదారులు సమర్థవంతమైన రూట్ కాజ్ అనాలిసిస్ నిర్వహించి, తగిన దిద్దుబాటు చర్యలు అమలు చేసే వరకు సస్పెన్షన్ కొనసాగుతుంది. ఈ ముసాయిదా సవరణలపై 30 రోజుల పాటు ప్రజాభిప్రాయాన్ని, సలహాలను కోరారు.

NSD

VANCE - IRAN WAR

ఇరాన్‌తో జరిగిన యుద్ధమే 2026 మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ ఓటమికి కారణమని అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్ అన్నారు. 2024లో డోనాల్డ్ ట్రంప్‌కు మద్దతు తెలిపిన కొంతమంది ఓటర్లు ఈసారి డెమొక్రాట్ల వైపు మొగ్గు చూపారని పేర్కొన్నారు. ఓటర్ల శాతం తక్కువగా ఉండటం వల్ల ఈ పరాభవం జరగలేదని, గతంలో ట్రంప్‌కు మద్దతుగా నిలిచిన ఓటర్లే రిపబ్లికన్లకు వ్యతిరేకంగా ఓటు వేయడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని వాన్స్ తెలిపారు.

NSD

HOCKEY

హాకీ ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా మొహాలీలోని ఒలింపియన్ బల్బీర్ సింగ్ సీనియర్ అంతర్జాతీయ హాకీ స్టేడియంలో ఈరోజు జరిగే ఫైనల్ మ్యాచ్ లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్, జపాన్‌తో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటలకు ప్రారంభమవుతుంది. సెమీఫైనల్స్ లో దక్షిణ కొరియాపై 8-1 గోల్స్ తేడాతో ఘన విజయం సాధించి భారత్ ఫైనల్స్‌కు దూసుకెళ్లగా, మలేషియాతో జరిగిన మ్యాచ్ లో పెనాల్టీ షూటౌట్‌లో

జపాన్ విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. ఇక కాంస్య పతకం కోసం జరిగే పోరులో మలేషియా జట్టు దక్షిణ కొరియాతో తలపడనుంది.

NSD

IMD - WEATHER

తూర్పు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతాలపై ఉన్న 'మురసు' తుఫాను ఈరోజు మరింత బలహీనపడి అల్పపీడనంగా మారే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. దీంతో కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ లలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆంధ్రప్రదేశ్‌లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఒడిశా, కర్ణాటక, కేరళం, మాహే ప్రాంతాలలో కూడా ఇలాంటి వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది.

NSD

SHUKLA MP-I 05.11.2026

PM-ASIAN GAMES

Prime Minister Narendra Modi will interact with members of the Indian contingent that participated in the Asian Para Games 2026, at the Indira Gandhi Sports Complex in New Delhi today. He will also address the gathering on the occasion. India recorded its best-ever performance at the Asian Para Games held in Aichi-Nagoya, Japan, with 97 para-athletes winning a total of 114 medals. The medal tally includes 30 gold, 35 silver and 49 bronze medals. The programme will be attended by the medal-winning athletes, coaches, officials of the Paralympic Committee of India and the Indian Olympic Association, representatives of National Sports Federations, and officials of the Ministry of Youth Affairs and Sports.

CB/NARGIS/DIPENDRA/0410

SHUKLA MP-I 05.11.2026

I4C - ADVISORY

The Indian Cyber Crime Coordination Centre (I4C) has cautioned banks, non-banking financial companies (NBFCs) and fintech firms about a growing trend of financially motivated cyberattacks involving artificial intelligence agents. In an advisory issued to financial institutions, the

Indian Cyber Crime Coordination Centre, which functions under the Union Home Ministry has asked financial institutions to urgently implement measures prescribed in the Indian Computer Emergency Response Team (CERT-In) advisories. The advisory was issued after the National Cybercrime Threat Analysis Unit of I4C and CERT-In under Ministry of Electronics and IT has noticed a trend in cyber-attacks based cyber frauds on Banks, Non-Banking Financial Companies and FinTech Companies. Financial institutions have also been asked to align their security controls with CERT-In's May 2026 blueprint for reducing exposure and defending against AI-assisted vulnerability exploitation in digital infrastructure, as well as cybersecurity frameworks prescribed by their respective sectoral regulators. The financial institutions have been urged to report such incidents to CERT-In within six hours of detecting them. Banks and NBFCs are also required to report incidents to the Reserve Bank of India through its DAKSH portal within the same time frame. **ANAND/SHIVANG/ 0717**

SHAILESH DP-I 05.11.2026

CENTRE ADVISORY- LIVESTOCK

Centre has issued an advisory to all States and and Union Territories to strengthen fodder security, pasture development and livestock-supportive infrastructure through convergence under the Viksit Bharat-Guarantee for Rozgar and Ajeevika Mission (Gramin): VB-G RAM G Act, 2025. This advisory is jointly issued by the Department of Rural Development and the Department of Animal Husbandry and Dairying. The initiative adopts a whole-of-government approach to address fodder scarcity, strengthen livestock-related infrastructure and support the livelihoods of rural households, particularly small and marginal farmers and landless families dependent on livestock and dairy activities. It seeks to align rural employment and asset creation with the requirements of the livestock sector, while ensuring compliance with the provisions and planning framework of the Act.

The advisory identifies 22 relevant works from the list of 375 permissible works under the VB-G RAM G framework. These cover interventions relating to fodder cultivation and storage, pasture development, livestock shelters, dairy infrastructure and veterinary health facilities. The advisory also emphasises decentralised, bottom-up and Panchayati Raj Institution-led planning, with fodder development and livestock-supportive infrastructure integrated into Viksit Gram Panchayat Plans and aligned with local development priorities approved through the

Gram Sabha. The advisory calls upon States and UTs to prepare comprehensive State Action Plans for fodder security and livestock infrastructure through convergence among the Departments of Rural Development, Animal Husbandry, Agriculture and other relevant sectors.

SHIVANG/ANUPAM/ 1150 HRS

SHAILESH DP-I 05.11.2026

CAIT- RAHUL GANDHI

The Confederation of All India Traders (CAIT) has written a letter to Congress Leader and Leader of Opposition in Lok Sabha Rahul Gandhi, expressing the deep anguish and resentment of the trading community across the country over the repeated disruption of commercial activities in Delhi due to political rallies, protests and demonstrations over the past month. According to the letter, CAIT has questioned the Congress rally held on 1st of this month and the continued support extended by the Congress Party and other political parties to demonstrations organised by various groups during this period. The confederation announced that it will await Mr Gandhi's response to its letter. However, immediately after Diwali, a crucial national-level meeting of Delhi's traders and prominent trade leaders from across the country will be convened in New Delhi to decide the future course of action. CAIT has also announced that a nationwide Day of Condemnation will be observed on this issue. The date for the nationwide observance will be decided at the forthcoming national meeting in New Delhi. Talking to media, Secretary General of CAIT Praveen Khandelwal said that the confederation has asked five major questions to Mr Gandhi in the letter, seeking accountability for the losses incurred by traders.

BYTE- PRAVEEN KHANDELWAL

SHIVANG/ 1126 HRS

SHUKLA MP-II 05.11.2026

VANCE - IRAN WAR

US Vice President JD Vance blamed the war with Iran for the Republican Party's defeat in the 2026 midterm elections, saying some voters who backed Donald Trump in 2024 switched their support to

Democrats. In a social media post, Vance said the setback was not driven by low voter turnout but by former Trump supporters voting against Republicans. Meanwhile, Republican Congressman Jim Jordan, a close ally of US President Donald Trump, plans to run for House Republican leader, while House Majority Leader Steve Scalise is also expected to enter the race. Democrats have secured control of both the House of Representatives and the Senate, dealing a major setback to Trump. Trump congratulated Democrats in an interview with News channel, saying both parties would work together during the final two years of his term.

NANDINI/NET/0738

SHUKLA::CR MP-II 05.11.2026
HOCKEY

In in hockey, India will take on Japan in final of Asian Champions Trophy in Mohali today. The match will start at 7 PM at Olympian Balbir Singh Senior International Hockey Stadium. Defending champions India secured their place in the final with an authoritative 8-1 victory over South Korea in the semi-finals yesterday. Japan earned their spot in the final through a hard-fought battle against Malaysia. After playing out a goalless 0-0 draw in regulation time, Japan won the penalty shootout 5-3. Malaysia will face South Korea for Bronze medal match. More from our correspondent:

(V/C-RAJESH BALI)

"***The jubilation was all around as India dominantly entered the finals by thumping the sporting rivals Korea. Those who were cheering the team included 1975 World Cup Hockey winning Captain Ajitpal Singh and Aslam Sher Khan besides Zafar Iqbal, Olympian Balbir Singh Randhawa and Rajinder Singh Senior. Dashing Shilanand Lakra and Dilpreet Singh both hit the goal post twice besides Captain Harmanpreet Singh and other teamates who contributed with a single goal each. Sangjun Han from Korea was the face saver with the single goal. Earlier, China bruised Bangladesh 3-1 to be placed on 5th position in the tournament. It is yet to be seen that how the defending champions and five-time winner of the Asian Champions Trophy - India, will dribble the Samurais in the final. Rajesh Bali for Akashvani News.***"

RAJESH BALI/JALANDHAR/MAIL/0525

SHUKLA MP-I 04.11.2026

IMD - WEATHER

The Well marked Low Pressure Area which is remnant of Cyclonic Storm 'Murasu' over east Telangana and adjoining Coastal Andhra Pradesh is likely to weaken further into a Low Pressure Area today. The India Meteorological Department (IMD) forecast heavy rainfall very over South Interior Karnataka and Tamil Nadu Puducherry and Karaikal. The Met Department said that thunderstorm accompanied with with lightning gusty winds may prevail over Andhra Pradesh. Similar conditions are also expected over Odisha, Coastal Karnataka, Kerala and Mahe. Meanwhile, the air quality in Delhi-NCR continues to remain in the very poor category. According to the Central Pollution Control Board, Delhi's air quality index (AQI) was recorded at 368 at 7 AM today.

SHIVANG/0721